**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 08.05.2021

# కరోనా కాలంలో దాతలు ముందుకు రావాలి

**– బివి రాఘవులు పిలుపు**

సెకండ్ వేవ్ కరోనా విభృంబిస్తున్న నేపథ్యంలో పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛందంగా ముందుకు రావాలని సుందరయ్య విజ్ఞాక కేంద్రం ట్రస్ట్ ఛైర్మన్ బివి రాఘవులు పిలుపునిచ్చారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కరోనా పేషెంట్స్ కోసం ఐసోలేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడాన్ని అభినందిస్తూ బాగ్‌లింగంపల్లిలోని యాదాద్రి ఎన్‌క్లేవ్ కాలనీవాసులు ఆర్థిక చేయూతను అంధించేందుకు ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. ఎస్వికేలో కరోనా పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా సేవలు అందిస్తున్న ట్రస్ట్ సేవలకు 26 వేల రుపాయల నగదుతో పాటు, మూడు రైస్ బ్యాగ్‌లు, 100 కోడిగుడ్లు (మొత్తం రు.30వేల విలువ)ను ట్రస్ట్ చైర్మన్ బివి రాఘవులుకు మరియు బి వెంకట్, టి సాగర్‌లకు యాదాద్రి కాలనీ వాసులు అందజేసారు. ఈ సందర్భంగా యాదాద్రి కాలనీ వాసులకు బివి రాఘవులు ధన్యవాదాలు తెలియజేస్తూ, కరోనా కష్టకాలంలో రోగులను ఆదుకునేందుకు ముందుకు రావాలని దాతలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి ఎన్‌క్లేవ్ ఆర్గనైజర్స్ కలుకూరి రాజు, దాసరి రవి ప్రసాద్, టి. శ్రీనువాస్ రావు, షేక్ ముస్తఫా, సాయి కిషోర్, పి అరుణ్ కుమార్, ఎం దశరథ్, ఎం మహేందర్‌లు పాల్గొన్నారు.

**(జె బాబూరావు)**
**ఆఫీస్ కార్యదర్శి**